**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.27-12-2021.**

# కోవిడ్ కారణంగా అమరులైన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ గారు

కోవిడ్ నియంత్రణలో భాగంగా ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉండి విధులు నిర్వహిస్తూ తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డి.జి.పి. శ్రీ గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్., గారి చొరవతో "మ్యాన్ కైండ్ ఫార్మా సంస్థ" వారి సౌజన్యంతో కోవిడ్ కారణంగా అసువులు బాసిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు గల చెక్‌లను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.27.12.2021వ తేదీన డి.జి.పి. కార్యాలయం ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి చేతుల మీదుగా కోవిడ్ కారణంగా అసువులు బాసిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు గల చెక్‌లను అందించడం జరిగింది.

ఈ క్రమంలో విజయవాడ, పటమట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ కోవిడ్ కారణంగా అసువులు బాసిన ఎ.రామారావు, హెచ్.సి-92 గారి సతీమణి శ్రీమతి ఎ.లక్ష్మీ గారికి రూ.3 లక్షల నగదు చెక్‌ను మరియు విజయవాడ, 2వ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ కోవిడ్ కారణంగా అసువులు బాసిన ఎమ్.వి.వి.ఎస్.రాజు గారి కుమార్తె ఎమ్.భవ్యశ్రీ గారికి రూ.3 లక్షల నగదు గల చెక్‌లను పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అందజేసి, కోవిడ్ కారణంగా మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు "మ్యాన్ కైండ్ ఫార్మా సంస్థ" వారు గుర్తించి వారికి సహాయం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు, కోవిడ్ బాధిత పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరి ప్రశాంతి గారు, ఏ.ఆర్. ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి, ఏ.ఒ. శ్రీ రంగారావు, వెల్‌ఫేర్ ఆర్.ఐ. శ్రీ సుబ్రహ్మణ్యం మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

-- xx --